# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 21 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 305

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సరస్వతీ నది పుష్కర స్నానాలు.



కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ పిలుపు

జూన్ 5న రావాలంటూ నోటీసు పంపిన జస్టిస్ పీసీ ఘోష్

6న హరీశ్‌రావు, 9న ఈటల రాజేందర్ హాజరుకావాలంటూ సమాచారం

# విచారణకు రండి

హైదరాబాద్‌విచారణకు రావాలంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసు జారీ చేసింది. జూన్ 5న కమిషన్‌కు రావాలని కోరింది. కేసీఆర్‌తోపాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును అదే నెల 6న, ఆ సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్‌ను 9న హాజరు కావాలని సమాచారం ఇచ్చింది. ఈ మేరకు 'కాళేశ్వరం'పై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ మంగళవారం నోటీసులు పంపారు. జూన్ 5న బూర్గుల రామకృష్ణారావు భవనంలోని ఎనిమిదో అంతస్తులో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి కేసీఆర్ వెళ్లాల్సి ఉంటుంది. అఫిడవిట్లు, క్రాస్ ఎగ్జామినేషన్లలో అంశాల ఆధారంగానే...

**విచారణకు రావాలంటూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసు జారీ చేసింది. జూన్ 5న కమిషన్‌కు రావాలని కోరింది. కేసీఆర్‌తోపాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును అదే నెల 6న, ఆ సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్‌ను 9న హాజరు కావాలని సమాచారం ఇచ్చింది.**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 అక్టోబరులో కుంగడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో పాలుపంచుకొన్న వివిధ విభాగాల ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు, ఆర్థిక, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు, పే అండ్ అకౌంట్స్ అధికారులను విచారించింది. కొందరు స్వచ్ఛందంగానూ కమిషన్ ఎదుట హాజరయ్యారు. అందరి నుంచి అఫిడవిట్లను తీసుకొని, క్రాస్ ఎగ్జామిన్ చేశారు. వాటిలో వచ్చిన అంశాల ఆధారంగా ప్రస్తుతం కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను పిలిచినట్లు స్పష్టమవుతోంది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో తీసుకొన్న నిర్ణయాల ప్రకారమే తాము ముందుకెళ్లినట్లు పలువురు విచారణలో పేర్కొన్నారు. ఇంజినీర్లు చెప్పిన, ఇచ్చిన రికార్డులను నిర్ధారించుకోవడానికి, వివిధ అంశాలపై కేసీఆర్ అభిప్రాయాలను తెలుసుకోవడానికి హాజరు కావాలని కోరినట్లు సంబంధితవర్గాలు తెలిపాయి. కమిషన్ విచారణ దాదాపు పూర్తయిన దశలో కేసీఆర్‌ను పిలవడం ప్రాధాన్యాన్ని



## డీసీఎంను ఢీకొన్నకారు.. ఒకే కుటుంబంలో
# ముగ్గురు మృతి

హయత్‌నగర్: హైదరాబాద్ నగర శివారు హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు పక్కనే ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. హయత్‌నగర్‌లోని కుంట్లూరు వద్ద బుధవారం తెల్లవారుజామున అతి వేగంలో ఉన్న డీసీఎంను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. మృతులను ?కుంట్లూరుకు చెందిన చంద్రసేనారెడ్డి, త్రినాద్ రెడ్డి, వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. అయితే, ఇంటికి సరిగ్గా 100 మీటర్ల దూరంలోనే ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ఇంటికి చేరుకోవడానికి కొన్ని సెకన్ల ముందే ఈ ఘటన చోటుచేసుకుంది.

## సాదా బైనామాల సమస్యలను త్వరలో
# పరిష్కరిస్తాం!



ఆసిఫాబాద్: సాదా బైనామాల సమస్యలకు అతి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపూర్, మంచిర్యాల జిల్లా భీమారంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పెద్దపల్లి జిల్లాలో కార్యక్రమానికి మరో మంత్రి శ్రీధర్‌బాబు హాజరవ్వగా... కరీంనగర్ జిల్లా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... భూములున్న ఆసాములకు భద్రత కల్పించేదే భూభారతి చట్టమని పేర్కొన్నారు. రెండోదఫా పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసిన మండలాల్లో సమస్యలన్నింటినీ జూన్ 2వ తేదీనాటికి పరిష్కరిస్తామన్నారు. ఆరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామని, తహసీల్దార్, ఇతర రెవెన్యూ అధికారులు ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తులు తీసుకుని భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 9.26 లక్షల సాదాబైనామా సమస్యలు

పెండింగ్‌లో ఉన్నాయని వాటన్నింటికీ భూభారతి చట్టం ద్వారా న్యాయం చేస్తామన్నారు.సర్వేయర్ల కొరత తీర్చేందుకు ఇప్పుడున్న 286 మంది సర్వేయర్ల సంఖ్యను వెయ్యికి పెంచుతామని జూన్ రెండో తేదీ నాటికి 10,956 గ్రామాల్లో రెవెన్యూ అధికారుల్ని నియమిస్తామని తెలిపారు. భూమికి సంబంధించిన ప్రతి సమస్యను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.



## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ

సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం

2లో..

## కుట్రపూరితంగా
# నోటీసులు



### కెసిఆర్‌కు నోటీసులపై కవిత

తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి.

3లో..

## పెంచిన మెట్రో ఛార్జీల్లో
# స్వల్పంగా తగ్గింపు



హైదరాబాద్: నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

## మినీ అంగన్‌వాడీల జీతాలు
# పునరుద్ధరించాలి



పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి

తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా

సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్:** మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది.

## దుర్బలులపై శ్రద్ధ చూపితేనే..
# ప్రపంచ ఆరోగ్యం సాధ్యం: మోదీ



దిల్లీ: ప్రపంచ ఆరోగ్యం అత్యంత దుర్బలులపై మనం చూపే శ్రద్ధపైన ఆధారపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆరోగ్యకరమైన భావి ప్రపంచం కలుపుకొనిపోవడం, సమగ్ర దృష్టి, సహకారంతోనే సాధ్యమని చెప్పారు. నేడు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లకు భారతదేశ విధానాలు స్థిరమైన ప్రత్యామ్నాయ నమూనాలు చూపగలవన్నారు. జెనీవాలో జరుగుతున్న 78వ 'ప్రపంచ ఆరోగ్యసభ' సదస్సును ఉద్దేశించి మంగళవారం వీడియో సందేశం ద్వారా ప్రధాని మాట్లాడారు. ఈ ఏడాది ఇతివృత్తమైన 'ఆరోగ్యం కోసం ఒకటే ప్రపంచం' గురించి చెబుతూ ఇది ప్రపంచం పట్ల భారతదేశ దార్శనికతకు అనుగుణంగా ఉందన్నారు. భారతదేశ ఆరోగ్య సంస్కరణల్లో కలుపుకొనిపోవడం ప్రధానమైనదిగా పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్యబీమా పథకం 'ఆయుష్మాన్ భారత్' 58 కోట్లమందికి ఉచిత చికిత్సలు అందుతున్నట్లు తెలిపారు. 70 ఏళ్లు దాటిన భారతీయులు అందరికీ వర్తించేలా ఇటీవలే దీన్ని విస్తరించామన్నారు. భారత్‌లో వేలాది ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాల విస్తృత నెట్‌వర్క్ ఉందని.. క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి రుగ్మతలను ముందస్తు పరీక్షల ద్వారా గుర్తించడానికి ఇవి దోహదపడుతున్నట్లు వెల్లడించారు. అలాగే వేలాది ప్రభుత్వ ఫార్మసీలు తక్కువ ధరకు నాణ్యమైన మందులు అందిస్తున్నట్లుగా నొక్కి చెప్పారు. ఆరోగ్య వసతులను మెరుగుపరచడంలో సాంకేతికత పాత్ర గురించి చెబుతూ గర్భిణులు, పిల్లలకు టీకాలు వేయడంలో ఉపయోగపడుతున్న ప్రత్యేక డిజిటల్ ఆరోగ్య గుర్తింపు వ్యవస్థను వివరించారు. టెలీ మెడిసిన్ అనేది ఇపుడు వైద్యులకు అందరినీ చేరువ చేసిందన్నారు. భారత ఉచిత టెలీ మెడిసిన్ సేవల ద్వారా 34 కోట్ల సంప్రదింపులు జరిగినట్లుగా తెలిపారు. జూన్ నెలలో రాబోతున్న 11వ 'అంతర్జాతీయ యోగా దినోత్సవం'ను గుర్తుచేస్తూ ఈ ఏడాది 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యసమాజం కోసం యోగా' పేరుతో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలన్నీ పాల్గొనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

న్యూఢిల్లీ: వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోజాలదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోకూడదన్నారు. అంతకన్నా ముందు చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబల్ అన్నట్టుగా సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించడం, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధానం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత
సీజేఐ సంజీవ్ ఖన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.

జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్
అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడ్డాడని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించా డన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

## విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

న్యూఢిల్లీ:ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు.దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్.. ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు- వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టు-బడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

హైదరాబాద్: మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ
మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది.

# కాళేశ్వరంలో అవినీతి వెలికి తీసే పనిలో కమిషన్

**హైదరాబాద్:** రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు.తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంలో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు- మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగిందని నిలదీశారు.మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా.. కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని.బిజెపి పార్టీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి అంటే. భారతీయ జనతా పార్టీ కాదని.. అది బూతు జనతా పార్టీ అని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా వాళ్లకు సిగ్గు, లజ్జ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. 'బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నల్లికుట్లోడి లాగ కనిపిస్తాడు.. కానీ ఇంత నీచపు సోషల్ మీడియా నడిపిస్తున్నాడు. వాళ్ల మీద కేసు పెడదామంటే ఒక్కరికి కూడా మొహం ఉండదు. నా పాత వీడియోలు తీసుకొచ్చి బుద్ధి లేకుండా ట్రోల్ చేస్తుందని దుయ్యబట్టారు. ప్రపంచంలో మూడు జెండర్స్ ఉన్నాయని.. బిజెపి వాళ్ళు ఏ జెండరో తేల్చుకోవాలని చురకలంటించారు.



# ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల చర్చలు

### ఉద్యమ కార్యాచరన వాయిదా

**అమరావతి:** ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ ప్రభుత్వ చర్చలు ఫలించాయి. దీంతో ఉద్యమ కార్యాచరణను ఉద్యోగ సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాయి. సమాంతర మాద్యమం విషయంలో మాత్రం మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సచివాలయంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటించారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరించింది. ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరం మేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్, సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు- చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు

న్యూఢిల్లీ:హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-కై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్
ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు- అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా జరుగుతోందని చెప్పారు.

# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి.

మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.

గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి- మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్ఎస్ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు- పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్ఎస్ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023-24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు-బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# తిరువూరు నగర పంచాయతీ వ్యవహారం

విజయవాడ: తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారంఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు- ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు- చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు- చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసిన విషయం తెలిసిందే. వారంతా కూడా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొలగ్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీకి చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ ఇనపనూరి చిన్నారిని ఐదు రోజులు క్రితం తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ కారులో తీసుకుని వెళ్ళారని చిన్నారి తండ్రి, కొడుకు ఆందోళనకు దిగారు. తమ కూతురిని అప్పచెప్పాలని టీ-డీపీ నాయకులతో కలిసి నల్లగట్ల స్వామిదాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్వామి దాసు ఇంటి ముందు వైసీపీ నాయకులకు, టీ-డీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. ఎటు-వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

# భూ భారతి అర్జీలపై క్షేత్రస్థాయి విచారణ

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మే 20**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం కింద దాఖలైన దరఖాస్తులను నిశితంగా పరిశీలన జరుపుతూ, పక్కాగా క్షేత్రస్థాయి విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు, ప్రజల నుండి భూ సంబంధిత అంశాలపై అర్జీలు స్వీకరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ తీరును కలెక్టర్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. మెండోరా మండలంలోని బుస్సాపూర్, దూదిగాంలను సందర్శించి, ఫీల్డ్ ఎంక్వయిరీ జరుపుతున్న విధానాన్ని నిశిత పరిశీలన జరిపారు. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో దరఖాస్తుదారులు స్థానికంగా ఉన్నారా, లేదా అన్నది గమనించారు. అర్జీదారులతో భేటీ అయ్యి వారు ఏ అంశాలపై దరఖాస్తులు చేసుకున్నారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. రెవెన్యూ బృందాలు క్షేత్ర విచారణ సందర్భంగా పరిశీలిస్తున్న అంశాల గురించి వారిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూ భారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న డెస్క్ వర్క్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా డెస్క్ వర్క్, ఫీల్డ్ వెరిఫికేషన్ లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు శ్రీకాంత్, మల్లయ్య, కిరణ్మయి, సంతోష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# గురుకుల కళాశాలలకు "సత్యశోధక్" విద్యార్థుల ఎంపిక.

## - విద్యార్థులను సత్కరించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, మే 20**

ప్రభుత్వ గిరిజన గురుకుల కళాశాలకు ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి "సత్యశోధక్" పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కేతావత్ శివ, బట్టు సాయి తేజ, కేతావత్ సిద్దార్థ లు ఎంపిక అయ్యారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఇంటర్మీడియట్ కళాశాలలలో ప్రవేశానికి ప్రథమ, ద్వితీయ స్థాయి అత్యంత పోటీతత్వ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లా యాకుబ్ పుర గిరిజన కళాశాలకు కె. శివ, కె. సిద్దార్థ మరియు సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ గిరిజన కళాశాలకు బట్టు సాయి తేజ లు ఎంపిక కావడం జరిగింది. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ గిరిజన గురుకుల కళాశాలలకు ఎంపిక కావడం అభినందనీయమని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించుటకు ఉన్నత చదువులను పట్టుదల, క్రమశిక్షణతో చదవడం అత్యంత అవసరమని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు గంగారెడ్డి, రాజేశ్వర్ గౌడ్, లింగం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక

## జనసేనకి చెందిన గోవింద్‌రెడ్డి ఏకగ్రీవం



విశాఖపట్టణం: ఉత్కంఠ రేపుతూ వచ్చిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎట్టకేలకు ముగింది.. విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అలకవీడి కౌన్సిల్ సమావేశానికి టీడీపీ సభ్యులు 59 మంది హాజరయ్యారు.. సోమవారం కోరం లేక విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడిన విషయం విదితమే.. సోమవారం జరగాల్సిన ఈ ఎన్నిక కోరం లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవీఎంసీ డిప్యూటీ– మేయర్ ఎన్నికకు మొత్తం 56 మంది కార్పొరేటర్లు కావాల్సి ఉండగా.. నిన్ని జరిగిన ప్రత్యేక సమావేశానికి 54 మంది కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యారు. దీంతో డిప్యూటీ– మేయర్ ఎన్నికమంగళవారానికి వాయిదా పడింది.. అయితే, కోరం లేక ఎన్నిక నిలిచిపోవడంపై టీడీపీ, జనసేన హైకమాండ్ సీరియస్ అయ్యింది.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రంగంలోకి దిగారు.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా పలువురు నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు.. అసంతృప్త కార్పొరేటర్లను బుజ్జగించి దారిలోకి తీసుకొచ్చారు ఎమ్మెల్యేలు.. దీంతో, ఇవాళ 59 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడం.. కోరం ఉండడంతో.. డిప్యూటీ– మేయర్ ఎన్నికను పూర్తి చేశారు.. గత జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... అయితే జీవీఎంసీ మేయర్ హరి కుమారిపై కూటమిలోని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.. మేయర్‌గా టీడీపీ నేత ప్రమాణస్వీకారం చేశారు.. అలాగే డిప్యూటీ– మేయర్‌పై సైతం అవిశ్వాస తీర్మానం పెట్టారు.. కూటమిలో పదవుల పంపకాల్లో భాగంగా.. డిప్యూటీ– మేయర్ పదవి జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించినా.. కొందరు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకండం తో కాస్త ఆలస్యం అయ్యింది..

# కుట్రపూరితంగా నోటీసులు



**హైదరాబాద్:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ–సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా నని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ–సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు–నాట్లు– ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ–సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు–చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ–సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

# అనుమతి లేని ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు చేపట్టండి.

## - పిడిఎస్ యూ నాయకుల డిమాండ్.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 20:**

విద్యాశాఖ అనుమతులు లేకుండా అడ్మిషన్ చేపడుతున్న ప్రైవేట్ స్కూల్స్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోనీ కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో సిబిఎస్ సిలబస్ పేరుతో బిల్డింగ్ పూర్తి కాకముందే శ్రీ చైతన్య విద్యా సంస్థలు అడ్మిషన్స్ చేపడుతున్నారని,మరియు ఇతర ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తోకల పేర్లు పెట్టుకొని రోబోటిక్స్ ఏసీ క్లాస్ రూమ్స్ మరియు రాయితీల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్స్ చేసుకుంటు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని పేరు పొందిన ప్రైవేట్ స్కూల్స్ డొనేషన్స్ వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పైన ఉందని, ముందస్తుగా పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థుల ను ఒత్తిడి గురి చేస్తున్నారని, వీటి పైన కఠిన చర్యలు తీసుకోకపోతే పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, నగర సాయి కిరణ్, ప్రవేష్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు నగర పంచాయతీ వ్యవహారం

విజయవాడ: తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారంఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు– ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు–చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు– చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసిన విషయం తెలిసిందే. వారంతా కూడా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొలగ్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీకి చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ ఇనపనూరి చిన్నారిని ఐదు రోజులు క్రితం తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ కారులో తీసుకుని వెళ్ళారని చిన్నారి తండ్రి, కొడుకు ఆందోళనకు దిగారు. తమ కూతురిని అప్పుచెప్పాలని టీ–డీపీ నాయకులతో కలిసి నల్లగట్ల స్వామిదాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్వామి దాసు ఇంటి ముందు వైసీపీ నాయకులకు, టీ–డీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు– చేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. ఎటు–వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.



# రాష్ట్రంలో మరిన్ని గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణం

హైదరాబాద్: తెలంగాణలో రైతుల సౌకర్యార్థం మరిన్ని గోదాములు, శీతల గిడ్డంగులు నిర్మిస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఉత్పత్తుల భద్రత కోసం రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, రైతుబజార్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖలు, మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్‌లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాబార్డు, ఆర్ఐడీఎఫ్ నిధులతో గోదాములు, శీతల గిడ్డంగుల సామర్థ్యం పెంచుతాం. ప్రతి యార్డు పరిధిలో స్థలాలు ఎంపిక చేసి.. ప్రతిపాదనలు ఇవ్వాలి. యార్డుల్లో, రైతుబజార్లలో దళారులు, దొంగల బెడదను నివారించాలి. వానాకాలం సీజన్ కోసం ఇప్పటికే 40 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లను జిల్లాలవారీగా సిద్ధం చేశాం. 15 రోజుల్లో 2 కోట్ల ప్యాకెట్లు అందుబాటులోకి వస్తాయి. రైతులకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తాం. జొన్నల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలి. డీసీసీబీలు, అపెక్స్, వ్యవసాయ సహకార సంఘాల్లో ఆడిటింగ్ నిర్వహించి... అక్రమాలకు పాల్పడినవారి నుంచి నిధులు రికవరీ చేయాలి. దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న పీఏసీఎస్‌ల సీఈవోలను వెంటనే బదిలీ చేయాలి. నాలుగేళ్ల క్రితం ఆయిల్‌పామ్ వేసిన రైతులు ఉత్పత్తులను సాధిస్తున్నారో, లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలి" అని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకుడు గోపి, ఉద్యాన సంచాలకురాలు యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాల్లో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర.

## - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, మే 20:**

ప్రభుత్వ పాఠశాల లలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం లో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ, ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయులను దిశ నిర్దేశం చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మొదటి దశ శిక్షణ పూర్తయిందని, రెండవ దశలో 800 మందికి మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు సకాలంలో తల్లిదండులతో టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫారం సిద్ధంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జి గంగా కిషన్, ఏ సీ జీ ఈ బలరాం, పరీక్షల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# మరీ ఇంత హాటా!



తెలుగు ప్రేక్షకులకు 'భలే మంచిరోజు' చిత్రంతో పరిచయమైన వామికా గబ్బి, ఇప్పుడు బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిపోయినా, మన ఇండస్ట్రీ మీద ఆసక్తి తగ్గలేదు. చండీగఢ్‌లో పుట్టిన ఈ పంజాబీ బ్యూటీ హిందీ, తమిళ, మలయాళ, తెలుగు సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

వామికా గబ్బి.. తెలుగులో సుధీర్‌బాబుతో 'భలే మంచిరోజు' చిత్రంతో తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బ్యూటీ. చండీగఢ్‌లో పుట్టిన ఈ పంజాబీ బ్యూటీ హిందీ, తెలుగు, తమిళం, మలయాళం సహా పలు భాషల్లో సినిమాలు చేసింది. బాలీవుడ్‌లో సినిమాలు, వెబ్ సిరీస్‌లతో బిబీగా ఉన్న ఈ బ్యూటీ తెలుగులో బ్రేక్ కోసం తెగ ఆరాటపడుతోంది. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్‌కి యూత్ ఫిదా అయిపోయారు. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది.

ఇటీవల బాలీవుడ్‌లో వరుణ్ ధావన్, కీర్తి సురేష్ జంటగా నటించిన 'బేబీ జాన్' మూవీలో సెకండ్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది. సోషల్ మీడియాలో అయితే వామికాకి అదిరిపోయే ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా ఆమె కళ్లు చూసి జూనియర్ ఐశ్వర్య రాయ్ అంటూ ఫ్యాన్స్ పొగుడుతూ ఉంటారు. తెలుగులో మంచి అవకాశం కోసం ఎదురుచూస్తోన్న ఈ భామ అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో రీ ఎంట్రీ ఇవ్వనుంది. మరోవైపు ఈ అమ్మడు నటించిన 'భూల్ చుక్ మాఫ్' సినిమా ఈ నెల 23న రిలీజ్ కానుంది. ఇందులో రాజ్‌కుమార్ రావు హీరో. మ్యాగ్జిన్ ఫొటోషూట్లు, ఇతర ప్రైవేట్ ఈవెంట్లతో నిత్యం బిజీగా ఉండే వామికా.. ఎక్స్‌పోజింగ్‌లో ఎలాంటి కండిషన్లు పెట్టుకోదు. చాలా పొదుపుగా బట్టలేసుకుంటూ కుర్రాళ్లకి నిద్రలేకుండా చేస్తుంటుంది. ఆమె సోషల్‌మీడియాలో షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బ్యాంకాక్ ట్రిప్పుకు వెళ్లిన ఈ హ్యాట్ బ్యూటీ అక్కడ రచ్చరచ్చ చేస్తోంది. ఆమె ఇన్‌స్టాలో షేర్ చేసుకున్న ఫోటోలు చేస్తుంటే మన్మథుడికైనా మత్తెక్కమానదేమో అనిపిస్తుంది. వామికా హాట్ అని తెలుసుగానీ.. మరీ ఇంత హాట్ అనుకోలేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరెందుకు ఆలస్యం... వామికా గబ్బి అందాలపై మీరూ ఓ లుక్కేయండి.

# రికవరీ సాధ్యమేనా?



పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తోన్న చిత్రం 'హరిహర వీరమల్లు'. ఐదేళ్లుగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ మూవీకి ఇటీవలే గుమ్మడికాయ కొట్టారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రాన్ని జూన్ 12న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. 17వ శతాబ్దం నేపథ్యంలో సాగే ఈ కథలో పవన్ కల్యాణ్ చరిత్రాత్మక యోధుడిగా కనిపించనున్నారు. ఈ చిత్రానికి ముందుగా క్రిష్ డైరెక్షన్ వహించగా.. కొన్ని కారణాలతో మధ్యలోనే తప్పుకున్నారు. దీంతో దర్శకత్వ పగ్గాలు జ్యోతికృష్ణ చేపట్టారు. పవన్ కళ్యాణ్‌తో 'ఖుషీ' వంటి బ్లాక్‌బస్టర్ అందించిన ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న మూవీలో తొలి భాగమైన 'హర వీర మల్లు : పార్ట్ 1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' విడుదలకు సిద్ధమవుతుండటంతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ ఫ్యాన్స్‌కి కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ మూవీకి క్రియేట్ అవుతోన్న బజ్‌తో ఓపెనింగ్స్ భారీగా ఉండే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ సినిమాకి అనుకున్న దానికంటే భారీగా ఖర్చు అవ్వడంతో మేకర్స్ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. హరిహర వీరమల్లు ప్రాజెక్ట్ మొదలయ్యే టైమ్‌కి బడ్జెట్ అంచనా రూ.150 కోట్లు అనుకోగా.. పూర్తయ్యేసరికి రూ.200 కోట్లు దాటిందట. ఏకంగా ఐదేళ్లు సెట్స్ మీద ఉండటంతో నిర్మాతకు వడ్డీల భారం తడిసి మోపెడు అయినట్లు ఇండస్ట్రీ టాక్. ఈ నేపథ్యంలోనే రెమ్యునరేషన్ విషయంలో పవన్ తీసుకున్న నిర్ణయం ఏఎం రత్నానికి కాస్త ఊరట కలిగించిందనే చెప్పాలి. తన వల్ల ఆలస్యం అయిన సినిమాలకు అడ్వాన్స్ తప్ప మిగతా రెమ్యునరేషన్ తీసుకోనని పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు వార్తలొచ్చాయి. అదే జరిగితే ఆయనకు భారీ ఊరట దక్కడం ఖాయమంటున్నారు.

ఇక 'హరిహర వీరమల్లు' సినిమా బిజినెస్ సంగతికొస్తే.. దీని ఓటీటీ రైట్స్‌ని అమెజాన్ ప్రైమ్ రూ.50కోట్లకు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక థియేట్రికల్ రైట్స్ విషయంలో మేకర్స్ రూ.125 కోట్లు చెబుతున్నట్లు టాక్. అయితే పవన్ కళ్యాణ్ మార్కెట్ ప్రకారం అంత వర్కౌట్ అవుతుందా అని డిస్ట్రిబ్యూటర్లు ఆలోచిస్తున్నారట. దీనిపై ఇరువర్గాల మధ్య చర్చ నడుస్తోందని... కొద్దిరోజుల్లో ఓ క్లారిటీ రానుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. పవన్ కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీతో వస్తోన్న 'హరిహర వీరమల్లు'పై ఇటు సినీ ఇండస్ట్రీలోనూ, అటు పొలిటికల్ వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంది. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా అయిన తర్వాత ఆయన్నుంచి వస్తోన్న తొలి సినిమా కావడమే ఇందుకు కారణం.

# పొలిశెట్టితో మణిరత్నం..

మణిరత్నం ప్రస్తుతం థగ్ లైఫ్ మూవీతో ఫుల్ బిజీగా ఉన్నాడు. జూన్ 5న ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన థగ్ లైఫ్ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. కమల్ హాసన్, శింబు మధ్య పోరాటాలు అదిరిపోయాయ్ అని అంతా ప్రశంసిస్తున్నారు. మణిరత్నం ఈజ్ బ్యాక్ అనేలా మేకింగ్ ఉందని, రెహమాన్ ఆర్ఆర్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఉందని అంతా పొగిడేస్తున్నారు. ఇక మణిరత్నం ప్రస్తుతం థగ్ లైఫ్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. అయితే ఈ క్రమంలోనే తన నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద చర్చలు జరుగుతున్నాయి. మణిరత్నంతో నవీన్ పొలిశెట్టి సినిమా ఉంటుందని కోలీవుడ్‌లో చర్చలు స్టార్ట్ అయ్యాయి. గతంలోనే ఈ మేరకు రూమర్లు వచ్చాయి. కానీ అప్పుడు ఎవ్వరూ అంతగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు కోలీవుడ్‌లో మాత్రం ఈ కాంబో మీద చర్చలు ఎక్కువగా జరుగుతున్నాయి.





కోలీవుడ్‌లో వార్తలు వస్తుండటంతో ఈ కాంబో ఫిక్స్ అయిందని అంతా నమ్ముతున్నారు. నవీన్ పొలిశెట్టి ప్రస్తుతం ఎంత బిజీగా ఉన్నాడో అందరికీ తెలిసిందే. చేతికి గాయం అవ్వడం, రెస్ట్ తీసుకోవడంతో నవీన్ పొలిశెట్టి ప్రైమ్ టైం అంతా కూడా వృథా అయిపోయింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు అనే సినిమాను చేస్తున్నాడు. ఈ మూవీని ఈ ఏడాది రిలీజ్ చేసేందుకు నవీన్ ప్లాన్ చేస్తున్నాడు. అసలు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీ బ్లాక్ బస్టర్ అయిన తరువాత కంటిన్యూగా సినిమాలు చేసి ఉంటే వేరేలా ఉండేది. కానీ నవీన్ చేతికి గాయం అవ్వడంతో కొన్ని నెలల పాటు రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాడు. దీంతో ఆయన్నుంచి రావాల్సిన ప్రాజెక్టులన్నీ కూడా ఆలస్యం అవుతూనే ఉన్నాయి. ఏజెంట్, జాతి రత్నాలు సీక్వెల్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయన్న సంగతి తెలిసిందే.

ఇక ఇప్పుడు మణిరత్నంతో సినిమా ఓకే అయితే.. మిగిలిన ప్రాజెక్టుల్ని నవీన్ పొలిశెట్టి పక్కన పెట్టే అవకాశం ఉంది. ఇక మణిరత్నంతో మూవీ అంటే అటు తమిళం, ఇటు తెలుగులోనూ మంచి డిమాండ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. అదొక క్రేజీ లవ్ స్టోరీ అని, ప్రజెంట్ ట్రెండ్‌కు తగ్గట్టుగా ఆ కథ ఉంటుందని సమాచారం.

# ఇదేం స్పీడు రా బాబు..



వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటున్నాడు. ఒక సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే మరో మూవీని ప్రారంభిస్తున్నాడు. ఆల్రెడీ సెట్స్ మీద కూడా ఇంకొన్ని చిత్రాలున్నాయి. ఆల్రెడీ ఈ శుక్రవారం నాడు లెవెన్ అనే మూవీని నవీన్ చంద్ర ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చాడు. ఆ కొత్త చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనగనగా ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా నవీన్ చంద్ర హీరోగా కరాలి మూవీ రాబోతోంది. శ్రీమతి మందలపు ప్రవల్లిక సమర్పణలో విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్ మీద నవీన్ చంద్ర, రాశీ సింగ్, కాజల్ చౌదరి హీరో హీరోయిన్లుగా మందలపు శివకృష్ణ నిర్మిస్తున్న తొలి చిత్రం 'కరాలి'. ఈ మూవీకి రాకేష్ పొట్టా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఆదివారంనాడు ఘనంగా జరిగాయి.

సినిమాల మీదున్న ప్యాషన్ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ వదిలేసి, వీఆర్ఎస్ తీసుకుని మరీ ఇండస్ట్రీలోకి వచ్చాడట. సేవింగ్స్ మొత్తాన్ని పట్టుకుని ఇండస్ట్రీలోకి వచ్చి ప్రొడక్షన్ కంపెనీని స్టార్ట్ చేశానని నిర్మాత మందలపు శివకృష్ణ చెప్పుకొచ్చాడు. ఇక తనను నమ్మి అవకాశం ఇచ్చిన నవీన్ చంద్రకి, నిర్మాత శివకి డైరెక్టర్ రాకేష్ పొట్టా థాంక్స్ చెప్పాడు. ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి నవీన్ చంద్ర మాట్లాడుతూ.. చాలా డిఫరెంట్ మూవీ అని అన్నాడు. కరాలి అనే టైటిల్ ఎంత కొత్తగా, డిఫరెంట్‌గా ఉందో.. సినిమా కూడా అంత డిఫరెంట్‌గా ఉంటుందని చెప్పుకొచ్చాడు. తన కెరీర్‌లో మొదటి సారిగా యాక్షన్ ప్యాక్ట్ ఎంటర్టైన్మెంట్ మూవీ చేస్తున్నానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా అందరికీ నచ్చుతుందని, నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నాడు. నవీన్ చంద్ర ఆల్రెడీ ఈ ఏడాది గేమ్ ఛేంజర్ అంటూ ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఇక గత వారం లెవెన్ అంటూ పలకరించాడు. ఇటు సినిమాలు, అటు వెబ్ సిరీస్‌లు అంటూ నవీన్ చంద్ర అన్ని చోట్లా తన సత్తాను చాటుకుంటున్నాడు. ఇక ఈ కరాలి చిత్రంతో నవీన్ చంద్ర మాస్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు సిద్ధం అవుతున్నాడు. ఈ మూవీ షూటింగ్ అప్డేట్స్, రిలీజ్ డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# రజినీకాంత్‌తో ఛాన్స్...

తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ 75ఏళ్ల వయసులోనూ ఊహించని స్పీడ్‌తో సినిమాలు చేసుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్‌తో 'కూలీ' మూవీ చేస్తోన్న ఆయన 'జైలర్ 2'లోనూ నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' సినిమా ఆగస్టు 14న రిలీజ్ కానుంది. అయితే ఈ రెండు సినిమాల తర్వాత రజినీకాంత్ రిటైర్ కాబోతున్నారంటూ ఇటీవల వార్తలు రాగా.. దానిపై ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇదే విషయాన్ని మీడియా ప్రతినిధులు ఆయన భార్యని అడగ్గా.. నాకు తెలిస్తే నేనే సమాధానం చెప్పేదాన్ని అని అన్నారు. దీంతో రజినీకాంత్‌కి ఇప్పట్లో సినిమాలకు రిటైర్‌మెంట్ ప్రకటించే ఆలోచన లేదని తెలిసిపోయింది. ఈ రెండు సినిమాల తర్వాత ఆయన ఎవరితో సినిమా చేస్తారన్న దానిపై క్లారిటీ లేకపోయినా చాలామంది డైరెక్టర్ల పేర్లు వినిపిస్తున్నాయి. ఈ లిస్టులో తెలుగు యంగ్ డైరెక్టర్ పేరు వినిపిస్తోంది. ఆయనే వివేక్ ఆత్రేయ. మెంటల్ మదిలో, బ్రోచేవారెవరురా, అంటే సుందరానికి, సరిపోదా శనివారం చిత్రాలతో మంచి టాలెంటెడ్ డైరెక్టర్‌గా నిరూపించుకున్న వివేక్ ఆత్రేయ ఏకంగా రజినీకాంత్‌తో ఛాన్స్ కొట్టినట్లు వార్తలు రావడం అందరినీ షాక్‌కి గురిచేస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ



మైత్రీ మూవీ మేకర్స్ రజినీకాంత్‌తో ఓ సినిమా ప్లాన్ చేస్తోందని.. దీనికి దర్శకత్వ బాధ్యతలు వివేక్ ఆత్రేయకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్త నిజమా? కాదా? అన్నది తేలాలంటే వీరిలో ఎవరో ఒకరు క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

రైటర్‌గా కెరీర్ ప్రారంభించిన వివేక్ ఆత్రేయ.. 'మెంటల్ మదిలో' సినిమాతో డైరెక్టర్ గా టాలీవుడ్ కు పరిచయమయ్యాడు. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే ఆయన్నుంచి మరో సినిమా రావడానికి రెండేళ్ల సమయం పట్టింది. శ్రీవిష్ణుతోనే తీసిన 'బ్రోచేవారెవరురా' చిత్రం మంచి విజయం సాధించింది. ఆ తర్వాత నానితో ఎన్నో అంచనాల మధ్య తీసిన 'అంటే సుందరానికి' చిత్రం ఫ్లాప్ కావడంతో ఇండస్ట్రీని షాక్ చేసింది. అంతేకాదు వివేక్ ఆత్రేయ టేకింగ్‌పైనా ఎన్నో విమర్శలు వచ్చాయి. రెండేళ్ల తర్వాత నాని మరో అవకాశం ఇవ్వగా 'సరిపోదా శనివారం'తో హిట్టు కొట్టాడు. ఇప్పుడు ఏకంగా రజినీకాంత్‌తో ఛాన్స్ వచ్చిందన్న వార్త నిజమైతే మాత్రం ఆయన కెరీర్ దూసుకుపోవడం ఖాయం.

# జీవితాంతం రుణపడి ఉంటా...



అన్ని భాషల్లోనూ ఒకే రకమైన క్రేజ్ తెచ్చుకునే నటులు చాలా అరుదుగా ఉంటారు. ప్రస్తుత జనరేషన్లో అలాంటి నటుడు ఎవరైనా ఉన్నారంటే అది మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మాత్రమే. 'ఉప్పెన', 'సైరా' చిత్రాలతో తెలుగువారికి పరిచయమైన విజయ్ సేతుపతి.. తమిళంలో అగ్రనటుడిగా క్రేజ్ సొంతం చేసుకున్నారు. 'జవాన్'తో బాలీవుడ్‌లో విలనిజం చూపించారు. తమిళంలో అనేక ప్రాజెక్టులు చేతిలో ఉండగానే తెలుగులో పూరీ జగన్నాథ్ డైరెక్షన్లో ఓ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడు. ఇందులో సీనియర్ నటి టబు కీలకపాత్రలో నటిస్తున్నారు. విజయ్ సేతుపతి హీరోగా, రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా అరుముగ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'ఏస్' విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా ఈ నెల 23న థియేటర్లలోకి రానుంది. ప్రస్తుతం 'ఏస్' ప్రమోషన్లలో బిజీగా పాల్గొంటున్న విజయ్ సేతుపతి డైరెక్టర్ ఆరుముగ కుమార్ గురించి ఓ ఆసక్తికరమైన విషయం చెప్పారు. నటుడిగా తాను ఈ స్థాయిలో ఉండటానికి ఆయనే కారణమని పాత విషయాలను గుర్తుకుతెచ్చుకున్నారు.

'సినిమాల్లో అవకాశాల కోసం తిరుగుతున్నప్పుడు 'వర్ణం' అనే మూవీ ఆడిషన్‌కి వెళ్లారు. అక్కడ భూపతి అనే మేనేజర్ నా ఫోటోలు నిర్మాతలకు ఇచ్చాడు. వాళ్లు నన్ను పిలిచి సన్నివేశం గురించి చెప్పి నన్నే డైలాగులు రాసుకుని నటించమని చెప్పారు. అప్పటివరకు నేను డైలాగులు రాయగలగనని నాకే తెలియదు. ఏవో కొన్ని డైలాగులు రాసి దగ్గర్లోని షాప్‌లో హెయిర్ జెల్ కొనుగోలు చేసి దాన్ని రాసుకుని నటించి చూపించాను. ఆ చిత్రానికి ఆరుముగ కుమారే డైరెక్టర్. నన్ను తీసుకోవాలా వద్దా అని నిర్మాతలు ఆలోచిస్తున్న సమయంలో ఆయన వెళ్లి.. ఈ అబ్బాయి చాలా బాగా నటించాడు.. తప్పకుండా తీసుకోండని నన్ను సిఫార్స్ చేశారు. అలా నాకు సినిమాల్లో తొలి అవకాశం ఆరుముగ కుమార్ వల్లే వచ్చింది. ఆ తర్వాత 'నడువుల కొంజం పక్కా కనోమ్' మూవీకి కూడా నన్ను తీసుకోని టైమ్‌తో ఆరుముగ సారే సిఫార్స్ చేశారట. ఈ విషయం '96' డైరెక్టర్ ప్రేమ్ ద్వారా నాకు తెలిసింది. అలా నా కెరీర్‌లో తొలి అడుగులు వేస్తున్న సమయంలో ఆరుముగ కుమారే నాకు అండగా నిలిచారు. ఈ జీవితం ఆయన ఇచ్చిందే. అందుకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను' అని ఆనాటి ఘటనను గుర్తుచేసుకున్నారు విజయ్ సేతుపతి. విజయ్ కామెంట్స్ వైరల్‌గా మారాయి.

# పాయల్‌కు వచ్చిన సమస్య ఏంటి?..



పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం కంటి సమస్యతో బాధపడుతోంది. ఈ విషయాన్ని తాజాగా ఆమె తన ఇన్ స్టాగ్రాంలో వెల్లడించింది. తన కంటికి ఇప్పుడు సరిగ్గా ఏమీ కనిపించడం లేదని, అంతా బ్లర్డ్‌గా కనిపిస్తోందని చెప్పుకొచ్చింది. అన్నీ డబుల్ డబుల్ కనిపిస్తున్నాయని, అసలు ఈ సమస్య ఎప్పుడు పోతుందో? అని అంతా ఆ దేవుడి దయ అని చెప్పుకొచ్చింది. హెల్త్ బాగా లేకపోయినా కూడా ఆల్రెడీ ఓ ఈవెంట్ కోసం కమిట్ అయి ఉండటంతో ప్రస్తుతం అక్కడికే వెళ్తున్నాను అని చెప్పుకొచ్చింది. పాయల్ రాజ్‌పుత్ కంటి సమస్యతో బాధపడుతోందట. తన కంటికి ఏమీ కూడా సరిగ్గా కనిపించడం లేదట. అలా హెల్త్ బాగా లేకపోయినా కూడా ఇచ్చిన కమిట్మెంట్ కోసం ఓపెనింగ్ ఈవెంట్ కోసం వెళ్లిందట. ప్రస్తుతం ఈ మేరకు తన హెల్త్ అప్డేట్ ఇస్తూ వదిలిన వీడియోని ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. ప్రస్తుతం ఆమె కంటికి మాత్రం అన్నీ రెండు రెండుగా కనిపిస్తున్నాయట. మరి దీనికి చికిత్స ఎలా ఉంటుందో చూడాలి. పాయల్ ప్రస్తుతం సరైన అవకాశం, సక్సెస్ కోసం చూస్తోంది. ఆర్ఎక్స్ 100 తరువాత అవకాశాలు బాగానే వచ్చాయి. కానీ విజయం మాత్రం మళ్లీ అంత సులభంగా దక్కలేదు. చివరకు మంగళవారం అంటూ మళ్లీ అజయ్ భూపతి వల్లే హిట్టు దొరికింది. అలా చాలా ఏళ్లకు మళ్లీ మంగళవారం అంటూ హిట్టు కొట్టినా పాయల్‌కి మాత్రం అవకాశాలు కరువయ్యాయి. ఇక దీంతో పాయల్ విసిగిపోయినట్టుగా కనిపిస్తోంది. ఇండస్ట్రీలో కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు అంటూ తన బాధనంతా సోషల్ మీడియా వేదికంగా పంచుకుంది. ఇక పాయల్‌కి ఎక్కువగా పెట్స్ అంటే ఇష్టం అన్న సంగతి తెలిసిందే. తన ఇంట్లో ఉండే పెట్స్ కోసం ఓ షెల్టర్ కావాలని కూడా పాయల్ తన ఇన్ స్టాటో పెట్టిన సంగతి తెలిసిందే. ఇలా పాయల్ ఎక్కువగా ఇన్ స్టా స్టోరీల ద్వారానే అభిమానులను సంప్రదిస్తుంటుంది.

పాయల్ ఇలానే ఇన్ స్టా స్టోరీలో తన ప్రస్తుత పరిస్థితి గురించి వివరించింది. పాయల్ నిన్న ఓ ఈవెంట్‌కు కారులో వెళ్తూ ఉంది. మార్గమధ్యంలోనే ఓ వీడియో తీసింది. ఆ వీడియోని స్టోరీలో పెట్టింది. 'ప్రస్తుతం నాకు కంటి సమస్య వచ్చింది. దాని పేరు కూడా సరిగ్గా పలకలేకపోతోన్నాను.. నా కంటికి ఇప్పుడు ఏదీ కూడా సరిగ్గా కనిపించడం లేదు.. అన్నీ రెండు రెండు కనిపిస్తున్నాయి.. కాస్త బ్లర్డ్‌గా కనిపిస్తున్నాయి.. పరిస్థితి ఎలా ఉన్నా కూడా.. ఆల్రెడీ ఇచ్చిన కమిట్మెంట్‌కి అనుగుణంగా ఈవెంట్‌కు వెళ్లాల్సిందే.. ఇక అక్కడ ఎలా మ్యానేజ్ చేయాలో.. అసలు ఈ సమస్య ఎలా తీరుతుందో.. అంతా ఆ దేవుడి దయ.. అయినా ఇప్పుడు ఈ కళ్లద్దాలు పెట్టి మ్యానేజ్ చేస్తాను.. కనిపించకపోతే ఏం నటించగలను కదా?' అని పాయల్ చెప్పుకొచ్చింది.